జాతీయ తెలుగు దినపత్రిక


# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

గురువారం 5

డిసెంబర్ 2024



## అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదినం



# ఆ బడిలో ఒకే విద్యార్థి



**వరంగల్ ప్రభుత్వ పాఠశాలలో ఒకే విద్యార్థి, ఒకే ఉపాధ్యాయుడు**

**పాఠాలు చెప్పేందుకు రోజు 5 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తున్న టీచర్**

**ఐదుగురు విద్యర్థులకు ఏడుగురు ఉపాధ్యాయులు**

**మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అధికారులు ప్రయత్నాలు**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధి శివారులోని కోనాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకే విద్యార్థి, ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నారు. ఏడో డివిజన్ పరిధిలోని కోనాపురంలో 50 కుటుంబాలు ఉండగా, ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పిల్లలను వసతి గృహాల్లో, గురుకులాల్లో ఉంచి చదివిస్తున్నారు. ఇక్కడి ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి విద్యార్థి ఎలికట్టె శ్రేయస్ ఒక్కడే చదువుకుంటున్నాడు. ఈ విద్యార్థికి పాఠాలు చెప్పేందుకు ఒక్కరే ఉపాధ్యాయుడు జగన్ మోహన్ వర్ధన్నపేట నుంచి సుమారు 5 కిలోమీటర్లు సైకిల్‌పై వచ్చి వెళ్తున్నారు.

పాఠశాలలో రెండు గదులు ఉండగా, ఒక తరగతిలో అంగన్‌వాడీ కేంద్రం, మరో గదిలో పాఠశాలను నడుపుతున్నారు. దీంతో పాటు మూడు కిలోమీటర్ల దూరంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలున్నాయి. ఎస్సీ బాలికల వసతి గృహం, ఎస్టీ గురుకుల బాలికల విద్యాలయం, ఎస్టీ బాలుర వసతి గృహం ఉండటంతో ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రస్తుతం 8 మంది పిల్లలు ఉన్నారు. అందులో అయిదుగురు వచ్చే సంవత్సరం ఒకటో తరగతిలోకి వస్తారని ఉపాధ్యాయుడు చెప్పారు.

ఐదుగురు విద్యర్థులకు ఏడుగురు ఉపాధ్యాయులు : కరీంనగర్ జిల్లా బిజిగిరిషరీఫ్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐదుగురు విద్యార్థులకు ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. పిల్లలు లేక 9, 10వ తరగతులు జరగడం లేదు. మొత్తంగా ఆరో తరగతిలో ఇద్దరు, ఏడులో ఒకరు, ఎనిమిదో తరగతిలో ఇద్దరు విద్యార్థులు చదువుతున్నారు. వీరిలోనూ రోజూ ఇద్దరు లేదా ముగ్గురే పాఠశాలకు వస్తున్నారు. 2022-23లో ఇక్కడ 18 మంది విద్యార్థులు ఉండేవారు. గతేడాది నలుగురు విద్యార్థులు పదో తరగతి పూర్తి చేశారు. పదో తరగతికి రావాల్సిన ఒక్క విద్యార్థి కూడా వేరే పాఠశాలలో - మిగతా 2లో

# మంత్రి పొంగులేటిని గజమాలతో సత్కరించిన మార్కర్స్ అసోసియేషన్ సభ్యులు



5

# అరుదైన వైద్య చికిత్సను అందించి ప్రాణం కాపాడిన యశోదా హాస్పిటల్స్ బృందం



# కేరళ, కర్ణాటకలు అతలాకుతలం

**చెన్నై :** మూడు రోజులపాటు తమిళనాడు, పుదుచ్చేరిని వణికించిన ఫెంగల్ తుఫాన్.. ఇప్పుడు కేరళ, కర్ణాటకపై ప్రభావం చూపుతోంది. దీని ప్రభావంతో రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఫెంగల్ తుఫాను ప్రభావం ఇంకా కొనసాగుతోంది. ఇప్పటికే తమిళనాడు, పుదుచ్చేరిలో తుఫాన్ ప్రభావంతో మూడు రోజులు అతిభారీ వర్షాలు కురిశాయి. దీంతో రెండు రాష్ట్రాలు చిగురుటాకులా వణికాయి. ప్రాణ నష్టం జరుగకపోయినా తీవ్ర ఆస్తినష్టం జరిగింది. తాజాగా పశ్చిమ?మధ్య వైపు కదిలిన ఫెంగల్ తుఫాన్.. ఇప్పుడు కేరళ, కర్ణాటకపై ప్రభావం చూపుతోంది. తెలంగాణలోనూ వర్షాలు కురుస్తున్నాయి. తుఫాన్ బలహీనపడుతుందని ఐఎండీ తెలిపినా, వర్షాలు మాత్రం ఆగడం లేదు. తాజాగా కేరళకు ఐఎండీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. కేరళలోని మలప్పురం, కోజికోడ్, వాయనాడ్, కన్నూర్‌లో గడిచిన 24 గంటల్లో 20 సెం.మీల కన్నా ఎక్కువ వర్షపాతం నమోదైంది. మొదట కొట్టాయం, పతనంతిట్టలను ఆరెంజ్ అలర్ట్‌లో ఉంచింది, అయితే వాతావరణ పరిస్థితులు మరింత దిగజారడంతో ఇది ఎరుపు రంగుకు అప్‌గ్రేడ్ చేయబడింది. వాతావరణ హెచ్చరికల దృష్ట్యా, పతనంతిట్ట, కొట్టాయం మరియు వాయనాడ్‌లోని జిల్లా యంత్రాంగం డిసెంబర్ 2, సోమవారం అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. ఇందులో పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీలు కూడా ఉన్నాయి. కేరళ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ నివాసితులు, ముఖ్యంగా కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాల్లోని వారు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. నదీ తీరాలు, డ్యామ్‌ల సమీపంలో నివసించే ప్రజలు ముందుజాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడం, మేఘాల కారణంగా చీకటి నేపథ్యంలో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. నవంబర్ 30న తమిళనాడు, పుదుచ్చేరి తీరాలను తాకిన ఫెంగల్ తుఫాను డిసెంబర్ వరకు ఈ ప్రాంతాన్ని ప్రభావితం చేసింది. డిసెంబర్ 1 సాయంత్రం నాటికి వ్యవస్థ బలహీనపడి అల్పపీడనంగా మారిందని

# వచ్చేసిన నాగాస్త్ర

**బెంగళూరు :** భారత సైన్యానికి అత్యాధునిక డ్రోన్లు అందుబాటులోకి వచ్చాయి. ఆత్మాహుతి డ్రోన్లుగా పిలిచే నాగాస్త్ర 1 తో ఇప్పుడు భారత సైనికులకు మరికొంత ఆయుధ బలం వచ్చి చేరినట్టయింది. రాత్రి వేళ కూడా టార్గెట్‌ని ఛేధించడం వీటి స్పెషాలిటీ. స్వదేశీ పరిజ్ఞానంతో నాగపూర్‌కు చెందిన సోలార్ ఇండస్ట్రీస్ వీటిని తయారు చేసి, భారత సైన్యానికి అందించింది. జీపీఎస్ ఆధారంగా కూడా నాగాస్త్ర 1 డ్రోన్లు పనిచేస్తాయి. చైనా సరిహద్దుకు సమీపంలోని లడఖ్‌లోని నుబ్రా వ్యాలీలో ఈ నాగాస్త్రం పరీక్షలు జరిగాయి. అంటే భవిష్యత్తులో సర్జికల్ స్ట్రైక్స్ కోసం యుద్ధ విమానాల అవసరం లేదన్నమాట. ఈ డ్రోన్ల ద్వారా శత్రువుల స్థావరాల్లోకి రహస్యంగా ప్రవేశించి దాడులు చేయవచ్చు. నాగాస్త్ర 1 డ్రోన్లు శత్రువుల భూభాగంలోకి వెళ్లి విధ్వంసం కలిగిస్తాయి. అత్యవసర సేకరణ అధికారాల కింద సోలార్ ఇండస్ట్రీస్ ఎకనామిక్స్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్‌కి గతంలోనే వీటి తయారీకి ఆర్డర్ ఇచ్చింది భారత సైన్యం. ఈ డ్రోన్లను సైనిక భాషలో మందుగుండు సామగ్రి అంటారు. వీటిని భూమి నుంచి సులభంగా ప్రయోగించవచ్చు. 1.5 కిలోల పేలుడు వార్ హెడ్‌లను మోసుకెళ్లడంలోనూ ఎలాంటి ఇబ్బంది ఉండదు. టెర్రరిస్ట్ లాంచ్ ప్యాడ్లు, శత్రువుల శిక్షణా శిబిరాలను ఈ డ్రోన్లతో దాడులు జరపవచ్చు. ఈ డ్రోన్ల బరువు తొమ్మిది కిలోలు ఉంటుంది. ఇది ఒకేసారి 60 నిమిషాల పాటు ఎగరగలదు. కార్యాచరణ పరిధి రెండు భాగాలుగా విభజించబడింది. వీడియో లింక్ పరిధి 15 కిలోమీటర్లు. 4500 మీటర్ల ఎత్తులో ఎగిరే ఈ డ్రోన్ శత్రు ట్యాంకులు, బంకర్లు, సాయుధ వాహనాలు, ఆయుధ డిపోలు లేదా సైనిక బృందాలపై నేరుగా దాడి చేయగలదు. రక్షణ రంగంలో మేక్ ఇన్ ఇండియా కింద సైన్యం 480 నాగాస్త్ర 1 డ్రోన్‌లను ఆర్డర్ చేసింది. ఈ డీల్ విలువ 300 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. మొదటిసారిగా ఇలాంటి డ్రోన్లను నాగపూర్‌కు చెందిన ఇఇఒ కంపెనీ విదేశాల నుంచి కొనుగోలు చేసింది. వాటిని సైన్యానికి కావాల్సిన విధంగా రూపొందించింది. నాగాస్త్ర 1 డ్రోన్లతో భారత సైన్యం చేతికి మరో అత్యాధునిక అస్త్రం వచ్చి చేరినట్టయింది.

# వాలంటీర్లు జాతిహితులు

ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల స్వచ్ఛంద సేవకులు, అనేక వాలంటీర్ ఆర్గనైజేషన్లు తమ అమూల్య సమయాన్ని, అనుభవాన్ని, అపార ఆధునిక జ్ఞానాన్ని వెచ్చించి, నిస్వార్థ సేవాగుణాలను ప్రదర్శిస్తూ సమాజాభివృద్ధి, సంక్షోభ కూపాల్లో చిక్కిన జనాలకు చేయూతనిస్తూ తమ జీవితాలను సుసంపన్నం చేసుకోవడం హర్షదాయకమే కాదు, సదా అనుసరణీయం కూడా. ప్రపంచవ్యాప్త వాలంటీర్ల సేవలను గుర్తించిన ఐరాస 1985 నుంచి ప్రతి ఏట 05 డిసెంబర్ రోజున " అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల లేదా వాలంటీర్ల దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030ని సాకారం చేయడంలో వాలంటీర్ల పాత్రను కొనియాడడం, ప్రోత్సహించడం, ప్రపంచ శాంతి స్థాపనలో వారి కృషిని ప్రస్తుతించడం, మానవీయ చేతులకు దండం మపెట్టడం లాంటి అంశాలను చర్చించడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి.

## ఆ బడిలో ఒకే విద్యార్థి

-మొదటిపేజీ తరువాయి

ప్రవేశం పొదడంతో ఆ తరగతిలో విద్యార్థులు లేకుండా పోయారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలపై ఫోకస్

# మోదం.. ఖేదం

**హైదరాబాద్ :** ఏడాది పరిపాలన పూర్తయిన తర్వాత ఎవరికైనా కూడా ఆత్మ పరిశీలన ఉంటుంది. సింహావలోకనం కూడా ఉంటుంది. మరి రేవంత్ రెడ్డికి తెలంగాణలో ఎలాంటి పరిస్థితి ఎదురవుతోంది? ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా? హైకమాండ్ లక్ష్యాలను సాధించారా? ఎటువంటి సవాళ్లను ఎదుర్కొంటున్నారు? ఎటువంటి సమస్యలను కొని తెచ్చుకున్నారు? ముఖ్యమంత్రిగా ఏడాది కాలం పూర్తిచేసుకుని రెండవ ఏడాదిలోకి రేవంత్ ప్రవేశించారు. ప్రభుత్వ అధినేతగా తన మార్క్ చూపించడంతోపాటు.. మార్పును కూడా ప్రజలకు అనుభవంలోకి తెచ్చారు. తన బృందంతో కలిసి పనిచేస్తూ కొత్త కొత్త విజయాలను నమోదు చేశారు. దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా.. ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ.. రైతులకు రెండు లక్షల వరకు రుణ మాఫీ చేసి సరికొత్త ఘనత సృష్టించారు. అంతేకాదు తక్కువ సమయంలోనే ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసి రికార్డు సృష్టించారు. సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటా కు 500 చొప్పున బోనస్ ఇస్తున్నారు. ఇక మూసి నదిని సుందరీకరించేందుకు అడుగులు పడుతున్నాయి. వచ్చే 50 సంవత్సరాల అవసరాలు తీర్చే విధంగా హైదరాబాదు నగరం అభివృద్ధికి ప్రణాళిక రూపొందిస్తున్నారు. దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణానికి రేవంత్ ముందడుగు వేస్తున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కంకణబద్ధమై ఉన్నట్టు సీఎంవో కార్యాలయం ప్రకటించింది. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించింది.. 500 కు వంట గ్యాస్ సిలిండర్లు ఇస్తోంది. 200 యూనిట్ల కంటే తక్కువ విద్యుత్ వాడే గృహాలకు ఉచితంగా కరెంట్ సప్లై చేస్తోంది. పంట పొలాలకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అవుతుంది.. హైదరాబాద్ నగరంలో కాలుష్యం తగ్గించడానికి 3000 వరకు ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నారు. బాపూ ఘాట్ ప్రాంతంలో అతిపెద్ద గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నారు. హైదరాబాద్ నగర వాసులకు గోదావరి నుంచి తాగునీరు అందిస్తున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ కు కంటే మెరుగ్గా ఫ్యూచర్ సిటీని ఏర్పాటు చేయనున్నారు. కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కాస్మెటిక్ చార్జీలను పెంచింది రేవంత్ ప్రభుత్వం.. మహిళల ఆర్థిక స్వావలంబనకు అడుగులు వేస్తున్నది. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల కోసం ప్రపంచ స్థాయిలోనే విద్యాలయాలు ఏర్పాటు కానున్నాయి. ధరణి పోర్టల్. ఎన్ఐసీ కి అప్పగించారు. మీడియాకు స్వేచ్ఛ కల్పించారు. మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపారు. పెట్టుబడులను కూడా భారీగా ఆకర్షిస్తున్నారు. ప్రాంతీయ బాహ్య వలయ రహదారి, రైలు ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేయడంతో తెలంగాణ దిశ మరింతగా మారనుంది. టైర్ -2 పట్టణాలలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు కానున్నాయి. వరంగల్ నగరాన్ని రెండవ రాజధానిగా తీర్చిదిద్దే కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇక ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి వ్యక్తి పది లక్షల రూపాయల విలువైన ఉచిత వైద్యం అందించేందుకు ప్రణాళికలు పొందుతున్నాయి. ప్రతినెల ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు లభిస్తున్నాయి. తెలంగాణ తల్లి విగ్రహం సచివాలయం ఎదురుగా ఏర్పాటు కానుంది. ఇవన్నీ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సానుకూల అంశాలు. లగచర్ల, హైడ్రా, మూసీ నది వెంబటి నిర్మాణాలను పడగొట్టడం, ప్రభుత్వ వసతి గృహాల్లో నాసిరకమైన ఆహారం విద్యార్థులకు పెట్టడం, రుణమాఫీ కొంతమందికి కాకపోవడం వంటివి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారాయి. రైతు భరోసా కూడా ప్రభుత్వం ఖాతాలలో జమ చేయకపోవడం ఒకింత ఇబ్బందిగా మారింది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాకపోవడం లబ్ధిదారుల్లో అసహనాన్ని కలిగిస్తోంది. ఇవన్నీ కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రతిబంధకాలుగా నిలిచాయి. మరోవైపు భారత రాష్ట్ర సమితి కూడా వరుసగా విమర్శలు చేస్తోంది. సామాజిక మాధ్యమాల వేదికగా ప్రభుత్వాన్ని ఎండగడుతోంది.

# అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదినం








ప్రజా జ్యోతి మధిర

ఈ సందర్భంగా ఈరోజు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క గారి జన్మదిన సందర్భంగా మదిర వినాయక దేవాలయంలో పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ శ్రేణులు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, పారుపల్లి విజయ్, రంగా శ్రీనివాసరావు, శ్రీనిధి విద్యాసంస్థల అధినేత ఇది అనిల్ కుమార్ నెహ్రూ, కరివేద సుధాకర్, భరత్ విద్యా సంస్థల ఎన్నికల శీలం వెంకటరెడ్డి, తన్నీరు రామకృష్ణ, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, ఎర్రగుంట రమేష్, పల్లపోతు ప్రసాద్ రావు, యన్నం కోటేశ్వరరావు, తూములూరు రాజా,సిద్ధం శెట్టి సందీప్, మాగం ప్రసాదు, తోట సాయి, కొంగర రవి, గద్దల రాజా, బాహటం వనజ తదితరులు పాల్గొన్నారులి

## తెలంగాణ ఉద్యమకారుడు మోరె భాస్కర్ మృతి పట్ల ఎంపీ వద్దిరాజు దిగ్భ్రాంతి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, కొత్తగూడెం పట్టణ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మోరె భాస్కర్ ఆకస్మిక మరణం పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దిగ్భ్రాంతి చెందారు. పార్లమెంట్ సమావేశాల కోసం ఢిల్లీ వెళ్లిన ఆయన భాస్కర్ మరణ వార్త తెలిసి కలత చెందారు. కొద్ది రోజుల క్రితం కొత్తగూడెంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్లో భాస్కర్ పాల్గొన్న ఉద్యమ ఘట్టాలను నెమరువేసుకున్న సందర్భాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. ఉద్యమకారులకు సన్మానం సందర్భంగా భాస్కర్ కు తాను చేసిన సన్మానం ఆఖరుది అవుతుందని అనుకోలేదని ఎంపీ రవిచంద్ర తన సంతాప ప్రకటనలో పేర్కొన్నారు. మోరె భాస్కర్ మృతికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ.. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరుకున్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా మల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలు

ప్రజా జ్యోతి మధిర

బుధవారం మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల, పట్టణ కాంగ్రెస్ కమిటీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ లిమల్లు నందిని విక్రమార్క జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి మల్లు నందిని విక్రమార్క కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం విద్యాలత, మాజీ ఎంపీపీ మెండెం లలిత, మున్సిపాలిటీ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకట్ రమణ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రామయ్య, సేవాదళ్ అధ్యక్షుడు అధూరి శీను, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, బొమ్మ కంటి హరిబాబు, నిడమనూరు వంశీకృష్ణ, మువ్వా వెంకయ్య బాబు, పట్టణ ఐఎన్టీయూసీ అధ్యక్షుడు షేక్ బాజీ, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, డివిజన్ కమిటీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, బండారు నరసింహారావు, మోదుగు బాబు, గద్దల విజయ్, మైలవరపు చక్రి, కోట డేవిడ్, కోట నాగరాజు, కాంగ్రెస్ నాయకులు పత్తిపరపు సంగయ్య, జాకీర్ హుస్సేన్, మొండితోక సుధాకర్, చేకూరి నాగార్జున, యన్నం కోటేశ్వరరావు, అల్లాడి గోపాలరావు, సంపసాల రామకృష్ణ, వనమా పిచ్చియా, సూర్యదేవర కోటేశ్వరరావు, పగిడిపల్లి డేవిడ్, తోట సాయి, సజ్జ ప్రసాద్, ఆవుల శీను, సురేష్, దూదేకుల జానీ, నూర్ మొహమ్మద్, మహిళా







కాంగ్రెస్ నాయకురాలు ఆయేషా కమల్, మైలవరపు శ్రీలక్ష్మి, బాహటం వనజ, రూతమ్మ, గద్దల రాణి, వనపర్తి కళావతి మరియు వివిధ హెూదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన రోశయ్య వర్ధంతి

ప్రజా జ్యోతి ఆర్సీ మధీర

శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపము నందు కళ్యాణ మండప అధ్యక్షుడు కురువెళ్ల కృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఆర్యవైశ్య ముద్దుబిడ్డ, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్, పలుమార్లు బడ్జెట్ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి , కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప అధ్యక్షుడు కురువెళ్ళ కృష్ణ మాట్లాడుతూ రోశయ్య చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కళ్యా ణ మండప ప్రధాన కార్యదర్శి నాళ్ళ శ్రీనివాసరావు, కళ్యాణ మండప ట్రెజరర్ వనమా ఝాన్సీ లక్ష్మి, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షుడు వనమా సూరి, మధిర మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధిర ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు వనమా కిరణ్ కుమార్ , శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు కపిలవాయి జగన్మోహన్ రావు, వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండప కమిటీ సభ్యులు చెడే కోటేశ్వరరావు, బంజారా కాలనీ వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ గుండెల ముత్తయ్య,పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు , కళ్యాణ మండప కమిటీ సభ్యు లు తదితరులు పాల్గొన్నారు.









# పోలింగ్ బూతులను పరిశీలించిన మండల అధికారులు

కారేపల్లి, డిసెంబర్ 4, ప్రజా జ్యోతి:

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల నిమిత్తం సింగరేణి మండల పరిధిలోని బాజుమల్లాయి గూడెం గ్రామపంచాయతీలో పోలింగ్ బూతులు, సౌకర్యాలు, ఎలా ఉన్నాయో బుధవారం ఎంపీడీవోజి. సురేందర్, ఎంపీఓ ఎం. రవీందర్ ప్రసాద్ లూ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయితీ పరిధిలో ఉన్నటువంటి స్థానిక అధికారులకు ఎన్నికలు నిమిత్తం బూతులలో వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు పలు సౌకర్యాలు, సదుపాయాలు కల్పించాలని పలు సూచనలు చేయడం జరిగింది. అనంతరం బాజు మల్లాయిగూడెం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగింది, మెనూ ప్రకారం భోజనం, కూరలు ప్రకారం ప్రతిరోజు వండి పెట్టాలని, వంట చేసేవారికి సూచించారు. చీమలపాడు, పాటి మీద గుంపు, సూర్య తండా, బోటి తండా, జైత్రం



తండా, ఎర్రబోడు, ఈ గ్రామ పంచాయతీలలో, పోలింగ్ బూతులు పరిశీలించి, పంచాయతీ కార్యదర్శులకు, పలుసూచనలు చేశారు. ఈ కార్యక్రమములో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు,తదితరులుపాల్గొన్నారు.

# సింగరేణి మండలంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**-టిడిపి మండల అధ్యక్షుడు రామారావు.**

**కారేపల్లి, డిసెంబర్ 4, ప్రజా జ్యోతి:**



బడుగు బలహీన వర్గాల సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని టిడిపి సింగరేణి మండల అధ్యక్షుడు పోలూరి రామారావు అన్నారు. బుధవారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలను ఉన్నత స్థితికి తెచ్చేందుకే స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని తెలుగు ప్రజలకు రాజకీయాల పట్ల అవగాహన కలిగించి అన్ని వర్గాలకు నేనున్నాను అని భరోసా కల్పించిన మహానుభావుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అని కొనియాడారు. టిడిపి సభ్యత్వ నమోదుకు గ్రామాలలో మంచి స్పందన లభిస్తోందన్నారు. జోరుగా సభ్యత నమోదు కార్యక్రమం సాగుతోందని ఉత్సాహంగా పార్టీలో చేరేందుకు కార్యకర్తలు ముందుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దూళిపాళ్ల భాస్కరరావు, కర్నాటి సీతారాములు, వేములూరి కోటాచారి, ఆవుల అంజయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, సాల్కిద్వాలి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు నిత్యాన్నదానం

**-అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన సిఐ,ఇమ్మడి.**

**కారేపల్లి,డిసెంబర్ 04, ప్రజా జ్యోతి:**





అయ్యప్ప స్వాములకు 41 రోజులు నిత్య అన్నదానం ఏర్పాటు చేయడం మహా పుణ్యకార్యమని కారేపల్లి సిఐ.బి.తిరుపతిరెడ్డి అన్నారు. కారేపల్లి సాయిబాబా ఆలయం పక్కన అయ్యప్పలు ఏర్పాటు చేసిన పీఠం వద్ద గురు స్వాములు గొడుగు శ్రీను, కేసగాని బాలకృష్ణ, బోళ్ల కుమార్, జంగ వెంకటేశ్వర్లు, అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నిత్యఅన్నదాన కార్యక్రమాన్ని సిఐబి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప పీఠం వద్ద పూజారి తిరుమల రామాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఎంతో పవిత్రతతో చేసే అయ్యప్ప స్వాముల దీక్షకు స్వాములకు నిత్య అన్నదానం ఏర్పాటు చేయటం ఎంతో పుణ్యమని, ఆ దేవుని కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. భక్తి మార్గంతోనే మనుషుల సద్గుణాలు ప్రవర్తన నడవడికలు మెరుగుపడతాయన్నారు. అనంతరం అయ్యప్ప స్వాములు సీఐ. తిరుపతిరెడ్డి, ఇమ్మడి తిరుపతిరావులకు సాలువ కప్పి ఘనంగా సత్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, భక్తులు, తొగర శ్రీను, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెగా ఫుడ్ పార్క్ ప్రారంభం... ప్రజా పాలన విజయోత్సవాలను విజయవంతం చేయండి

**-..ఎంఎల్ఏ మట్టా..**

**-హాజరుకానున్న పలువురు మంత్రులు.**

**సత్తుపల్లి డిసెంబర్4 ప్రజా జ్యోతి.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం అయిన సందర్భంగా, ప్రజా పాలన విజయోత్సవాలను, బుగ్గపాడు లో నిర్మించిన మెగా ఫుడ్ పార్కును ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న మంత్రివర్యులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గురువారం మధ్యాహ్నం 01:00 విచ్చేస్తున్నారు, కాబట్టి నియోజకవర్గంలోని ప్రజలందరూ , కాంగ్రెస్ పార్టీ అభిమానులు, రైతులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని, ప్రజాపాలన పండుగ విజయవంతం చేయాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తెలిపారు.

# నాస్ సర్వే పరీక్షలు పరిశీలించిన ఎంఈఓ... రాజేశ్వరరావు




**సత్తుపల్లి డిసెంబర్4 ప్రజా జ్యోతి.**

రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు అభ్యసన, సామర్థ్యాలను, పరీక్షించేందుకు, కేంద్ర విద్యా శాఖ ఆధ్వర్యంలో నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్షలు, పట్టణంలోని టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు. నాస్ టాలెంట్ స్కూల్లో 6 వ తరగతి చెందిన 30 మంది విద్యార్థులు ఈ పరీక్ష రాయడం జరిగింది. దీనిని సత్తుపల్లి ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాంగ్వేజ్, సాంఘిక, గణితం, సబ్జెక్టులకు సంబంధించిన అంశాలపై విద్యార్థుల సామర్థ్యాలను, పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం న్యాయ సర్వే పేర్లను పెర్ఫార్మెన్స్ అసెస్మెంట్ రివ్యూ అండ్ అనాలసిస్ ఆఫ్ నాలెడ్జ్ ఫర్ హెూలీ స్టిక్ డెవలప్మెంట్ రాష్ట్రీయ సర్వేక్షన్..24 పేరుతో నిర్వహిస్తారు అని అన్నారు. ఈ పరీక్ష అబ్జర్వర్ గా ఆల్విన్ బాబు, ఫీడ్ ఇన్వెస్టర్ గా నందిని పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టాలెంట్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అద్దంకి భూలక్ష్మి చిత్రపటానికి మువ్వా నివాళి



**సత్తుపల్లి డిసెంబర్4 ప్రజా జ్యోతి.**

విశ్రాంతి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ అద్దంకి వెంకటరత్నం సతీమణి, 13వ వార్డు కౌన్సిలర్ అద్దంకి అనిల్ వారి మాతృమూర్తి భూలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం ఆమె దిశ దినకర్మ కావటంతో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు వారి స్వగృహానికి వెళ్లి, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు, సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట కొత్తూరు కోటేశ్వరరావు, దారావత్ నాగరాజు, దొడ్డ రాజేంద్రప్రసాద్ (అమ్ములు) పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు

సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు.



కారేపల్లి, డిసెంబర్ 4, ప్రజా జ్యోతి :

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని పుట్టినరోజు వేడుకలు బుదవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్ మాట్లాడుతూ విక్రమార్క ఆశయాలు అందిపుచ్చుకున్న నందిని విశేషమైన సేవ కార్యక్రమాలతో అంతులేని ప్రజాదరణ పొందారన్నారు. ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, నాయకులు సురేందర్ మనియర్, భానోత్ హిరాలాల్, అడ్డగోడ ఐలయ్య, గుగులోతు భీముడు, మెదరి టోనీ, పోలగాని శ్రీనివాస్, కడియాల సుధాకర్, తాజుద్దీన్, ఎండి యాకూబ్ అలీ, మజీద్ పాషా, ఎండి అనీఫ్, శంషుద్దీన్, భూక్యా రంజిత్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో స్వల్ప భూ ప్రకంపనలు

కారేపల్లి, డిసెంబర్ 4, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలంలో బుధవారం ఉదయం సుమారు 7గంటల25 నిమిషములన సమయములో స్వల్ప భూ ప్రకంపనలు వచ్చినట్లు మండల అధికారులు ఒక ప్రకటన తెలిపారు. ఆ సమయంలో ప్రజలు భయాందోళనలకు గురై ఇండ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. ఉదయం సమయం కావడం వలన ప్రజలు ఇండ్లలో వారి వారి పనుల్లో నిమగ్నమై ఉన్నారు ఏం జరుగుతుందో అర్థం కాక ఆందోళన గురయ్యారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె నోటీస్




పాలేరు డిసెంబర్04 ప్రజా జ్యోతి

తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు బుధవారం ఎమ్మార్సీలో ఎంఈవో రాయల వీరస్వామికి సమ్మె నోటీస్ ఇచ్చారు. తమ సమస్యలపై వివిధ రూపంలో నిరసన వ్యక్తం చేసి 15 రోజుల్లో సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం కూసుమంచి మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, దుబ్బారి మైసయ్య, రాజ్ కుమార్, చెర్కుపల్లి ఉపేందర్, సంద్ర మధు, తులసి, కల్యాణి, సుజాత, మణేమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని గజమాలతో సత్కరించిన మార్కర్స్ అసోసియేషన్ సభ్యులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



తెలంగాణ రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నీ కలసి శుభాకాంక్షలు తెలిపిన మార్కర్స్ అసోసియేషన్ సభ్యులు మంత్రిగా సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి ని గజమాల శాలువా తో సత్కరించారు, కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియపరిచారు, అనంతరం సంఘము సమస్యలు మంత్రి కి తెలపడం జరిగింది, ఈ కార్యక్రంలో సంఘము సభ్యులు అదాలత్ నరేందర్ నునావత్ కిషన్ , ఎస్.కె జానీ. నవీన్. ,బూర్ల కృష్ణ, రహీం , గిరి. ,రామూర్తి. ,నరసింహరావు., భద్రం., దిలీప్., శ్రీనివాస్, వెంకటేశ్వర్లు. , రమేష్, ఫయాజ్ , అన్వర్, సన్యాసిరావు, కాజా, రాజేష్ సీతారాం ఖమ్మం గ్రానైట్ మార్కర్స్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన వైద్య చికిత్స ను అందించి ప్రాణం కాపాడిన యశోదా హాస్పిటల్స్ బృందం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో హైదరాబాద్ సోమాజిగూడ యశోదా హాస్పిటల్స్ ఎండీ , డి ఏం (పల్మనరీ అండ్ క్రిటికల్ కేర్ , గోల్డ్ మెడలిస్ట్) డాక్టర్ విశ్వేశ్వరన్ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మరిపెడ బంగ్లా కు చెందిన పేషంట్ శ్రీనివాస్ వెంకటిని ఇంటర్స్టిషియల్ లంగ్ డిసీజ్ అనే తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతు యశోదా హాస్పిటల్ కు వచ్చాడని అతన్ని అబ్జర్వేషన్ లో పెట్టి పర్యవేక్షించమని అన్నారు . యశోదా హాస్పిటల్స్‌లో చేరినప్పుడు , రోగి అత్యవసర పరిస్థితిలో ఉండి , ఊపిరితిత్తుల ఆక్సిజన్ సపోర్టును అత్యధికంగా అవసరపడుతున్నాడు . వెంటనే ఐసీయూ లో చేరిన రోగికి , డాక్టర్ విశ్వేశ్వరన్ మరియు అతని బృందం తీవ్రమైన చికిత్స అందించారు . వెంటిలేటర్ మద్దతులో ఉన్న రోగి , నిపుణుల పర్యవేక్షణలో మెరుగుపడి , వెంటిలేటర్ నుండి అవలంభించి , చివరకు ఆక్సిజన్ లేకుండా రోజువారీ కార్యకలాపాలను పూర్తి చేయగలిగాడు . ఇంటర్స్టిషియల్ లంగ్ డిసీజ్ (%×ూణ%) అనేది తీవ్రమైన , ప్రాణాంతక పరిస్థితి కావడం వల్ల , దీని నిర్వహణ కోసం నిపుణుల వైద్య సంరక్షణ అవసరం . గతంలో ఇది మానవికంగా నియంత్రించలేనిది గా భావించబడింది , కానీ ఇప్పుడు సమయానికి గుర్తింపు మరియు సమర్థవంతమైన వైద్యంతో దీన్ని బాగా నిర్వహించవచ్చు. బ్రాంకోస్కోపీ , క్రయోలంగ్ బయోప్సీ వంటి ఆధునిక పరికరాలతో , ఐ ఎల్ డి ను సరిగ్గా నిర్ధారించవచ్చు అన్నారు . ఒకటి , ఆక్సిజన్ అవసరమయ్యే ఐ ఎల్ డి రోగుల కోసం ఊపిరితిత్తుల నాటింపుపరిచయాలు కొత్త జీవితం ఇవ్వగలవు . యశోదా హాస్పిటల్స్ ఆ పరిమితి కలిగిన రోగులకు ఊపిరితిత్తుల నాటింపుపరిచయాలను నిర్వహించి , నూతన జీవితాన్ని ఇచ్చేందుకు ప్రావీణ్యం కలిగి ఉంది అని అన్నారు.

# ఘనంగా మల్లు నందినమ్మ జన్మదిన వేడుకలు

కల్లూరు డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):





పట్టణంలోనీ మెయిన్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక విద్యుత్తు శాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క జన్మదిన సందర్భంగా కల్లూరు సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు కాయలు, పాలు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి,మండలం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇజ్జిగానీ శ్రీలత,మండల బీసీ సెల్ అధ్యక్షులు గోసు వెంకటకృష్ణ,కిసాన్ మండల ఉపాధ్యక్షులు యలమరెడ్డి వెంకట్రామిరెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు యరమల నర్సిరెడ్డి, వనుకూరి నరసింహారెడ్డి,వేంసూరు మండలం కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె ప్రసాద్,కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలనునెర వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు.**

**కారేపల్లి, డిసెంబర్ 4,ప్రజా జ్యోతి :**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన సందర్భంగా విజయవంతంగా ప్రజా పాలన ప్రజా విజయోత్స సంబరాలు సాగించిందని సింగరేణి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు. బుధవారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తలారి చంద్రప్రకాష్ ,రాష్ట్ర మహిళా కమిటీ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సీనియర్ నాయకులు అండగోడ ఐలయ్య మాట్లాడుతూ ప్రమాణ స్వీకారం చేసిన రోజు నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సహా యావత్ పాలకవర్గం మొత్తం ఏ రోజు కూడా అధికార దర్పాన్ని ప్రదర్శించకుండా ప్రజలతో మమేకమవుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీలు రేణుక చౌదరి, రామ సహాయం రఘురాంరెడ్డి నేతృత్వంలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ లు అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నారు అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వరుస క్రమంలో నెరవేర్చుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని, మిగిలిన పథకాలను కూడా త్వరలో పూర్తి చేస్తారని అన్నారు. గత ప్రభుత్వాలు చేయనటువంటి ప్రజా సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ప్రతి కార్యకర్త ధైర్యంగా గ్రామాలలో పనిచేస్తూ ప్రజలలోకి సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలని వారు సూచించారు. కారేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో మండల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురైన సందర్భాలు ఉన్నాయని, వాటన్నింటిని దృష్టిలో ఉంచుకొని అంబులెన్స్ యొక్క ఆవశ్యకతను ప్రభుత్వానికి వివరించి కారేపల్లి వైద్యశాలకు 108 వాహనాన్ని మంజూరు చేయించారన్నారు. మండలంలో ఎన్నడూ లేనంత విధంగా ప్రతి గ్రామపంచాయతీలో ప్రతి గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాలు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రాష్ట్ర మంత్రుల సహాయ సహకారంతో పూర్తి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. పేద విద్యార్థులందరికీ కోసం వైరా కేంద్రంగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను తీసుకుని వచ్చారన్నారు. మండల వ్యాప్తంగా రైతులందరికీ రెండు లక్షల వరకు ఇటీవల విడుదల చేసిన జాబితాలో రుణమాఫీ అయిందన్నారు. రాబోయే కాలంలో నియోజకవర్గం, మండలం రాందాస్ నాయక్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఎన్నడూ లేని అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్ మనియర్, బానోతు హిరాలాల్, మేదరి టోని, గుగులోతు బీముడు, పోల గాని శ్రీను, కడియాల సుధాకర్, ఎండి అనీఫ్, ఎండి యాకూబ్ అలీ, తాజుద్దీన్, శంషుద్దీన్, మజీద్ పాషా, భూక్యా రంజిత్, చందర్, వినోద్, సాయి తదితరులు పాల్గొన్నారు

# రాజీ మార్గమే రాజ మార్గం

**- రాజీ పడడానికి అవకాశం ఉన్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...**

**-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ టి. రాజగోపాల్**

**-ఈ నెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి..**

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**-జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**






రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ టి. రాజగోపాల్ అన్నారు. బుధవారం జిల్లా కోర్ట్ లోని న్యాయ సేవాధికార సంస్థ హాల్లో ఈ నెల 14న చేపట్టబోయే జాతీయ లోక్ అదాలత్ నిర్వహణపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. సుప్రీంకోర్టు, రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 14న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. గత లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో 10712 కేసులు పరిష్కరించి, రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచామన్నారు. ఇప్పటి వరకు జిల్లాలోని వివిధ కోర్టుల్లో 6277 కేసులు గుర్తించామని, ఇంకా కేసులు గుర్తించి, గత లోక్ అదాలత్ కంటే ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ నెల 14న వివిధ కోర్టుల్లో లోక్ అదాలత్ ప్రత్యేక బెంచ్ లు ఏర్పాటుచేస్తామన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నెరేళ్ల శ్రీనివాసరావు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు అందజేసిన మంత్రి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్

**-తుంబురు దయాకర్ రెడ్డి**






**పాలేరు డిసెంబర్ 0 4 ప్రజా జ్యోతి**

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండలంలో జీళ్ళచెరువు, గోపాలరావుపేట గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి, కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి పంపిణి చేశారు. బుధవారం కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా జీళ్ళచెరువు గ్రామానికి చెందిన అమరగాని సుదర్శన్ కు రూ. 12,500, ఆర్. అరుణమ్మ కు రూ. 26వేలు చెక్కులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫార్సు మేరకు తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ చెక్కులను కూసుమంచిలోని మంత్రి క్యాంఫ్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొంత ఆసరాగా ఉంటుందన్నారు. పార్టీలకు అతీతంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీప్ పండ్ నుంచి రుణాలు మంజూరు చేస్తున్నారని తెలిపారు. జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, నాయకులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఒక్కటైన అక్కినేని నాగచైతన్య-శోభిత ధూళిపాళ్ల




**అన్నపూర్ణ స్టూడియోలో వైభవంగా పెళ్లి వేడుక..**

**వివాహానికి హాజరైన చిరంజీవి, టి.సుబ్బరామిరెడ్డి..**

## వరి నేరుగా విత్తే వ్యవసాయంపై రైతులకు శిక్షణ




**కల్లూరు డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):**

ముచ్చవరం రైతు వేదిక నందు నేరుగా విత్తే వరి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం రైతు శిక్షణ కేంద్రం నుండి వ్యవసాయ అధికారి అరుణ జ్యోతి,భాస్కర్ రావు,పి ఎల్ ఫౌండేషన్ నుండి హర్షదీప్ పాల్గొనడం జరిగింది.వరి నేరుగా వెదజల్లడం వలన కూలీ ఖర్చు, పంట సమయం మరియు నీరు ఆదా అవుతుందని తెలియజేశారు. అదేవిదంగా కలుపు మందులు, మరియు పురుగు మందులపై రైతులకు అవగాహనా కల్పించారు.ఆయిల్ పామ్ సాగులోని లాభాలను వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి ఎం. రూప,వ్యవసాయ విస్తరణ అధికారి పవన్ కళ్యాణ్,వైకంటి శ్రీనివాస్ రావు,ఇనుముల వెంకయ్య,బుసం శ్రీను,ముచ్చవరం క్లస్టర్ పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

## కూసుమంచి మండల యూత్ అధ్యక్షుడిగా భయ్యా. వినయ్ కుమార్



**పాలేరు డిసెంబర్ 04 ప్రజా జ్యోతి**

ఆగస్ట్ – సెప్టెంబర్ నెలలో జరిగిన ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కూసుమంచి మండల యూత్ అధ్యక్షుడిగా నాయకన్ గూడెం గ్రామానికి చెందిన భయ్యా. వినయ్ కుమార్ 811 ఓట్లు సాధించి అత్యధిక మెజారిటీతో విజయం సాధించాడు. తన విజయానికి మద్దతు తెలిపి గెలుపుకు సహకరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన విజయంలో కీలకపాత్ర పోషించిన జిల్లా నాయకులు, మండల నాయకులకు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శిలు, వివిధ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు, యూత్ అభిమానులు సహకారం మరువలేనిదని అన్నారు. రానున్న రోజుల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కు , కార్యకర్తలకు, యూత్ అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రాణబిక్ష పెట్టండి...!

**-ఆర్థిక సహాయం చేసి కుటుంబాన్ని ఆదుకోండి**

**-వేడుకుంటున్న కిడ్నీ బాధితులు మొలుగుమాటి సత్యం**





**కల్లూరు డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):**

రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబాలలో ఆర్థిక సంక్షోభం ఏర్పడితే వారి అవస్థలు వర్ణనాతీతం.కుటుంబ సభ్యుల భవిష్యత్తు భద్రత ఇంటి యజమానిపై ఆధారపడి ఉంటుంది.ఇంటి యజమాని అచేతన స్థితిలో ఉంటే ఆ కుటుంబ పరిస్థితి భగవంతుడికెరుక.అటువంటి దుర్భరమైన స్థితి మండలంలో చంద్రుపట్ల గ్రామపంచాయతీకి చెందిన మొలుగుమాటి సత్యం పరిస్థితి.కిడ్నీలు పాడై తన భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారి మృత్యువుతో పోరాడుతున్నాడు.తన కళ్ళ ఎదుట కుటుంబం ఆర్థిక స్థితిగతులతో అవస్థల పడుతున్న తానేమి చేయలేక దీనంగా ఎదురుచూస్తున్నాడు.పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించాలని లక్ష్యంతో కుటుంబ పోషణకు ఆటో నడుపుతూ జీవనం కొనసాగించానని తెలిపాడు. అకస్మాత్తుగా అనారోగ్య పాలవడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి ప్రశ్నార్ధకంగా మారి అవస్థ పడుతూ తన ఆరోగ్యాన్ని కాపాడుకోలేని తన ఆర్థిక స్థితి దాతల సహాయం కోసం ఎదురుచూసేలా చేసింది.షుగర్,బీపీ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో తన పరిస్థితే ఆగమ్య గోచరంగా ఉంటే కుటుంబమేమైపోతుందోనని ఆయుష్ ను కూడగట్టుకొని జీవిస్తున్నట్లు తెలిపాడు.తన భార్య హైమావతి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుందని తెలిపారు.ఎటుచూసినా ఆర్థిక సంక్షోభమే.కుటుంబానికి దాతల సహాయం అవసరం. అటువంటి దీనస్థితిలో మొలుగుమాటి సత్యానికి భార్య హైమావతి,ఇద్దరు కుమార్తెలు,కుమారుడు రాజేష్ ఉన్నారు.ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుమార్తెలకు వివాహం చేశాడు.కుమారుడు ఎం ఫార్మసీ చదువుతున్నాడని తెలిపారు.ఆయన చదువులకు,నా మందులకు డబ్బులు లేక అవస్థపడుతున్నామని తెలిపారు.కరోనా తో అనారోగ్యానికిపాలై సావు బ్రతుకల నుండి బయటపడి ఏడాది తిరగకముందే మరలా అస్వస్థకు గురైనప్పుడు పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో వైద్యం చేయించుకోగా తక్షణమే ఖమ్మం వైద్యశాలకు వెళ్ళమని చెప్పడంతో అక్కడ వైద్యులు పరీక్షలు చేసి రెండు కిడ్నీలు పాడైపోయాయని డయాలసిస్ చేస్తేనే బ్రతుకుతాడని లేకపోతే కష్టమేనని తేల్చిచెప్పడంతో తన శాయశక్తుల వడ్డీలకు లక్షకు పైగా తెచ్చి వైద్యం చేయించుకున్నానని అన్నారు.తనకు తెలిసిన వారి సమాచారంతో తిరువూరు ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ చేయించుకుంటున్నానని అన్నారు.కానీ రెండు రోజులకు ఒకసారి డయాలసిస్ చేయించుకోవడంతో వైద్యం కోసం నెలకి సుమారు 7000 రూపాయలు ఖర్చు అవుతున్నాయని అన్నారు.ఇంట్లో తింటానికి తిండితినే పరిస్థితే కష్టతరంగా ఉంటే, ఆటోలకు చార్జీలు లేక నరకం అనుభవిస్తున్నానని తెలిపారు.వైద్యం చేయించకపోతే ఏమైపోతానోనని భయపడుతున్నానని,చేతకాని దీనస్థితిలో నా కుటుంబాన్ని ఆదుకోండంటూ ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నాని కంట తడి పెట్టుకున్నాడు.ఇంతటి క్లిష్ట పరిస్థితిలో ఉన్న మొలుగుమాటి సత్యం కుటుంబాన్ని మానవత్వంతో ఆదుకోవాలని దాతలను ఆశ్రయిస్తున్నట్లు అన్నారు.సహాయం చేయాలనే సంకల్పం కలిగిన మానవతావాదులు ఎవరైనా ఉంటే ఆర్థిక సాయం అందించే వారు ఫోన్ నెంబర్ 8897517538 ని సంప్రదించగలరు.

## పూర్తయిన డబుల్ బెడ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-పూర్తికాని ఇండ్లకు సంబంధించి నిధుల ప్రతిపాదనలు సమర్పించాల్**

**ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యాచరణ చేపట్టాలి**

**డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఇందిరమ్మ ఇండ్ల పై అధికారులతో సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

జిల్లాలో నిర్మాణాలు, వసతులు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టర్, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇందిరమ్మ ఇళ్ల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 135 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి స్థాయిలో, సౌకర్యాలతో లబ్ధిదారులకు అందజేతకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇట్టి ఇండ్లకు గుర్తించిన అర్హుల జాబితా నుండి, దివ్యా%శీ%గులు, వృద్ధులు, ఒంటరి మహిళలు, నిరుపేద వారు ప్రాతిపదికన జాబితా ఎంపిక చేసి శనివారం లోగా అందజేయాలన్నారు. ఖమ్మం అర్బన్ లో నిర్మాణాలు పూర్తయి కేటాయింపుకు సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో 4 ఇండ్లను ట్రాన్స్‌జెండర్లకు ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. నిర్మాణాలు పూర్తయి, లబ్ధిదారులకు అందజేతకు సిద్ధంగా ఉండి, అర్హుల జాబితా సిద్ధం కాని ఇండ్లు 470 ఉన్నట్లు, వీటిలో స్వీకరించిన దరఖాస్తుల విచారణ పూర్తి చేసి, జాబితాను రెండు వారాల్లో సమర్పించాలన్నారు. ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, కనీస సౌకర్యాల కల్పన చేయాల్సిన ఇండ్లు జిల్లాలో 635 ఉన్నట్లు, ఇట్టి వాటిలో కనీస సౌకర్యాల కల్పనకు కావాల్సిన నిధులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జిల్లాలో నిర్మాణాలు పూర్తికాక, వివిధ స్థాయిల్లో ఉన్న నిర్మాణాలు పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు. సంబంధిత నిర్మాణదారులతో మిగులు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. పనులు గ్రౌండింగ్ అయి, పాక్షికంగా నిర్మాణాలు జరిగిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు జిల్లాలో 702 ఉన్నట్లు, వీటిని పూర్తికి నిధుల వివరాలు సమర్పించాలన్నారు. ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో రాజేశ్వరి, హౌజింగ్ ఇఇ శ్రీనివాస రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సాగులో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలి

**-ఉపాధి నిధుల తగ్గింపు పేదరికం పెంచడానికి**

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు: జాజిరి శ్రీనివాస్**

**పెనుబల్లి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి):**

పెనుబల్లి మండల కేంద్రంలోని విఎం బంజర చలమాల సూర్యనారాయణ భవనంలో బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజన, ఇతర పేదల సాగులో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో 10 గ్రామాల్లో గిరిజనలు ఇతర పేదలు గత 30 సంవత్సరాల నుండి పోడు వ్యవసాయం చేస్తున్నారని, ఈ పేదలపై ఫారెస్ట్ అధికారులు అక్రమ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు అని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజాసంఘాల పోరాట ఫలితంగా పాలకవర్గాలు గిరిజనులకు కొంతమందికి హక్కు పత్రాలు ఇచ్చారన్నారు, గిరిజనులతో పాటు, ఎస్సీ, ఇతర పేద కులాలకు



చెందినవారు పోడు సాగు చేసుకుంటున్న వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా కొన్ని జాబ్ కార్డులను తొలగించే ఆలోచనలో ఉందన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వాగ్దానం చేసిన 6 గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథం, తడికమళ్ళ చిరంజీవి, కుంజా రాములు, రాజినేని మంగమ్మ, జొన్నలగడ్డ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ బాలాజీ ఇరుముడికి హాజరైన నాయకులు, జర్నలిస్టులు



**తల్లాడ, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండలంలోని మంగాపురం గ్రామంలో బుధవారం తల్లాడ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న బాలాజీ నాయక్ స్వామి ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీలు పగడాల లచ్చిరెడ్డి, తాళ్ల జోసెఫ్, జర్నలిస్టులు ఎండి బహదూర్, గొర్ల బాబురావు హాజరై స్వామికి శుభాకాంక్షలు తెలిపారు. 41 రోజుల పాటు కఠోర దీక్ష చేపట్టి శబరిమలైకి వెళుతున్న సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- ప్రభుత్వ పాఠశాలల్లోనే క్రీడలకు ప్రాధాన్యత ఉంది**

**-విద్యార్థులు క్రీడల్లో రాణించాలి.. పతకాలు సాధించాలి**

**-బీసీ వసతి గృహ విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడా పోటీల విజేతలకు బహుమతులు అందించిన కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ఆడిన వారే భవిష్యత్‌లో రాణిస్తారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో వసతిగృహాల విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో విజేతలకు బహుమతుల ప్రదానంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, విజేతలకు, జ్ఞాపికలు బహుమతులను ప్రదానం చేసి విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి ముచ్చటించారు.. మీ అందరికీ అన్నగా చెప్పుతున్న అంటూ కలెక్టర్ మాట్లాడారు.. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రీడల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలన్నారు. విద్యార్థులను పోటీ ప్రపంచంలో పోటీపడేలా ఉపాధ్యాయులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. బాల బాలికలు ఆత్మవిశ్వాసంతో చదువు పైన శ్రద్ధ పెట్టి లక్ష్యం లో విజయం సాధించాలన్నారు. నేటి తరం విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనన్నారు. పాఠశాల స్థాయిలోనే బాలికలు ఖోఖో, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. క్రీడా ప్రతిభను బయటి ప్రపంచానికి పరిచయం చేసేందుకు క్రీడా పోటీలను నిర్వహించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మాత్రమే క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, నాకు కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులంటే మక్కువ ఎక్కువని తెలిపారు. క్రీడల





ప్రాముఖ్యత ఎలా ఉంటుందో తనకు తెలుసునని కలెక్టర్ అన్నారు. క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. విజేతలకు పతకాలు అందజేసి, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ మండలంలో కంపించిన భూమి



**తల్లాడ, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండలంలో భూమి కంపించింది. ప్రకృతి వైపరీత్యం కారణంగా భూకంపం వచ్చి తన ఇల్లు ధ్వంసం అయిందని తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన నారపోగు అక్కమ్మ అనే వృద్ధురాలు బుధవారం ఖమ్మంజిల్లా తల్లాడ తహశీల్దార్ వనజకు వినతిపత్రం అందించారు. ఉదయం 7 గంటల 27 నిమిషాలకు తాను ఇంట్లో ఉండగా అకస్మాత్తుగా భూకంపం రావడంతో ఇంటి పెచ్చులు ఊడి మీద పడ్డాయని వినతిలో పేర్కొంది. అదేవిధంగా ఇంట్లో ఉన్న వంట సామాగ్రి కిందపడి పోయాయని, ఆందోళనతో బయటకు పరుగులు తీసినట్లు వినతిలో పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యం కారణంగా తనకు నష్టం జరిగిందని, ప్రభుత్వం దయవుంచి ఆదుకోవాలని తహ సిల్దార్ కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన తహసిల్దార్ విచారణ చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని అన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన డీఈవో



**తల్లాడ, డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి న్యూస్)**

తల్లాడలో బాలభారతి విద్యాలయం, బిల్లుపాడు ఉన్నత పాఠశాలల నందు జరుగుతున్న నాస్ పరీక్షను జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ బుధవారం పరిశీలించారు. సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనమును పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి దామోదర ప్రసాద్, బిల్లుపాడు ప్రధానోపాధ్యాయులు జోసఫ్, పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నేత ఊడుగు రామయ్య కు నివాళులర్పించిన రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 4, ప్రజా జ్యోతి :**

మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ ఊడుగు రామయ్య 90 సంవత్సరాలు అనారోగ్యంతో కొక్కిరేణి తన నివాసంలో మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు రేపాకుల శివలింగం, బండి జగదీష్, బోడ పట్ల వెంకన్న, ఉన్నం రాజశేఖర్, పత్తి నాగేశ్వరరావు, ఊడుగు ఉపేందర్, తదితరులు ఊడుగు రామయ్య భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



# శక్తివంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తా

**- యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల వెంకట్**



**తిరుమలాయపాలెం, డిసెంబర్ 4, ప్రజా జ్యోతి :**

తిరుమలాయపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన దూదిమెట్ల వెంకట్ అన్నారు. ఇటీవల ఆలిండియా యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్ లైన్ లో ఎన్నికల్లో 9 మంది యువజన పార్టీ అధ్యక్షుల కు పోటీ పడగా 348 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామానికి చెందిన దూదిమెట్ల వెంకట్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం, ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు వివరిస్తూ సోషల్ మీడియా ద్వారా పథకాలను చేరవేస్తూ పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు కృషి చేస్తానని ఆయన తెలిపారు ఎంతో నమ్మకంతో మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎన్నికకు పరోక్షంగా ప్రత్యక్షంగా సహకరించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు చావా శివరామకృష్ణ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు పాలేరులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ఎదుగుదలకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఎంతో నమ్మకంతో నాపై 348 ఓట్ల మెజార్టీతో గెలిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ సీఎం రోశయ్య కు నివాళులర్పించిన పసుమర్తి



**కల్లూరు డిసెంబర్ 04(ప్రజా జ్యోతి):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య తృతీయ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన జిల్లా ఆర్యవైశ్య అధ్యక్షులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి.బుధవారం స్థానిక ఆర్యవైశ్య మండపంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు,జిల్లా ఆర్యవైశ్య సభ్యుల సమక్షంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చంద్రరావు రోశయ్యకి ఘన నివాళులర్పించి, వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సభ్యులు, కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# సంజీవయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి**

**తిరుమలాయపాలెం, డిసెంబర్ 4, ప్రజా జ్యోతి :**

సుబ్లేడ్ మాజీ గ్రామ సర్పంచ్ పోలే పొంగు సంజీవులు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి అన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు బుధవారం సుబ్లేడు గ్రామంలో జరిగిన దశదినకర్మలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో నిత్యం కలిసిమెలిసి ఉండి, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ చేదోడు వాదోడుగా ఉన్న సంజీవయ్య మరణించడం చాలా బాధాకరణమని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త సైనికుడిల పని చేయాలని పిలుపునిచ్చారు, అనునిత్యం సంజీవయ్య పేదల కోసం పనిచేశాడని ఆయన సేవలను గుర్తు చేశారు ఆయన అకాల మరణం సుబ్లేడు గ్రామ ప్రజలందరికీ దిగ్భ్రాంతిని గురి చేసిందని అన్నారు వారి కుటుంబ



సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని అభ యమిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడ మంగిలాల్, మాజీ ఉప సర్పంచ్ వెంకట్ నారాయణ, మాజీ ఎంపీటీసీ పోగుల కర్ణ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు వర వెంకటేశ్వర్లు, మండల తాసిల్దార్ పీవీ రామకృష్ణ, హస్నాబాద్ మాజీ సర్పంచ్ బొబ్బిలి భరత్ చంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు బోయిన కృష్ణ, కోటి సంజీవయ్య సోదరుడు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# మాలలను మనువాదులనడం నీకు తగదు మందకృష్ణ?

**-మాదిగలు కమ్యూనిస్ట్ లా?**

**-మాలమహానాడు ఖమ్మం జిల్లా ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి అధ్యక్షులు కొట్టే సుధాకర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

మాలలు మనువాదులయితే, మాదిగలు కమ్యూనిస్ట్ లా? అని మంద కృష్ణ ను ప్రశ్నించిన మాలమహానాడు ఖమ్మం జిల్లాఅధ్యక్షులు కొట్టే సుధాకర్ మాలలు మనువాదులు అని మందకృష్ణ మాదిగ ఆరోపించటం సిగ్గుచేటని, అవగాహన లేకుండా మాట్లాడటం మంచిది కాదని మాల కులాలు మనువాదులు కాదని వారు నిజమైన అంబేద్కర్, పూలే వారసులని, మంద కృష్ణ మాదిగ మాత్రం నిజమైన మనువాదని అందుకే పదేపదే బిజెపి అగ్ర నేతలను కలవడం జరుగుతుంది. బిజెపి, ఆర్ఎస్ఎస్, మనువాద మతతత్వ పార్టీల పంచినచేరి వారుచెప్పినట్లు మాట్లాడుతుండు కాబట్టి మందకృష్ణ నిజమైన వారసుడని అన్నారు.మంద కృష్ణ మాదిగ గురించి మొత్తం తెలుసుకొని మాన్యశ్రీ కాన్షిరాం మంద కృష్ణ కి అపాట్మెంట్ కూడ ఇవ్వలేదవు. తన పాలక వర్గాల పాలక పార్టీల కమ్యూనిస్టుల తప్పుడు లెక్కలతో, ఆశాస్త్రీయ, నయాన వాదనలతో వివిధ పార్టీలను సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తూ వర్గీకరణ పేరుతో మాదిగ జాతిని వాడుకుంటున్నావు. బిజెపి, ఆర్ఎస్ఎస్, మనువాద, మతవాద పార్టీల పంచన చేరి మాలలను మనువాదులు అనడం గొంగళి పై కూర్చొని బొచ్చు ఏరుకున్నట్టుంది అని ఎద్దేవా చేస్తున్నాం. నువ్వు బిజెపి, కాంగ్రెస్, తెలుగుదేశం, టిఆర్ఎస్ పార్టీ నాయకులతో మిలాకత్ఐ ఇప్పుడు మాలలను మనువాదులని పేర్కొనటం అర్థరహితమన్నారు. వందల ఏళ్ల నుంచి కలిసిమెలిసి జీవిస్తున్న మాల మాదిగల నడుమ మందకృష్ణ మాదిగ చిచ్చు పెడుతున్నాడని ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కారంచేడులో, చుండూరులో మాదిగలపై దాడులు జరిగినప్పుడు ఆనాడు మాలలే నాయకత్వం వహించారు. నువ్వెక్కడున్నావ్ మందకృష్ణ నీ వాళ్లను ఊతకోసకోసినప్పుడు నీవు ఏ పార్టీలో ఉన్నావు మరిచావా నీ బతుకు తెరువు కోసం మాదిగ అనే కులాన్ని వాడుకుంటున్నావు అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే వివేక్ మూడు పార్టీలు మారిండు అని విమర్శించటం తగదన్నారు పార్టీలు మారిన కులం మారదు కదా అని గుర్తు



చేస్తున్నాం. ఎస్సీ వెనుక బడిన కులాలను అభివృద్ధి లోకి తీసుకొని రావడానికి మాలలు వ్యతిరేకం కాదని, ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేయాలని కోరుచున్నాము. మాలకులాల సంఖ్య రాష్ట్రము లో రెండవ స్థానం ఉందని, చెప్పడానికి, చూపించడానికి మా బల ప్రదర్శన కు ఈ సభను నిర్వహించామని అన్నారు. మాలలను కులపరంగా వ్యక్తిపరంగా ఇతర కులాల నాయకులను గౌరవించినట్టు గౌరవించాలని పేర్కొన్నారు. మాలల పైన పెత్తనం చేసినట్లు నియంతృత్వంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఇన్చార్జ్ కొరివి దయానంద మాట్లాడుతూ మందకృష్ణ మాలలను మనువాదులు అనడం సిగ్గుచేటు ఇలాంటి పదజాలాలు మరొకసారి వాడితే సహించేది లేదని మాలలు ఎప్పుడైనా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీఅన్ని కులాలను కలుపుకొని రాజ్యాధికార దిశంగా ప్రయాణం చేస్తాం అని అన్నారు. వైరా నియోజకవర్గ ఇన్చార్జి దా మల్ల సత్యనారాయణ మాట్లాడుతూ మాలలు మనువాదులని మంద కృష్ణ మాదిగ అనడం సిగ్గుచేటని నేను దీనిని ఖండిస్తున్నాను అంటూ మాలలో ఎప్పుడైనా ఈ దేశాన్ని కాపాడుకునే విషయంలో ముందుంటారని మంద కృష్ణ మాదిగ లాగా మతవాదులు కాళ్లు పట్టుకొని బ్రతకాల్సిన అవసరం మాకు లేదని కులాల మధ్య చిచ్చు పెట్టి మంటకాగే అవసరం మందకృష్ణ మాదిగకు మాత్రమే ఉందని మాదిగలను మోసం చేస్తూనది మంద కృష్ణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల సుదర్శన్, కొరివి భాస్కర్, పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి సైకిల్ వితరణ

**పాలేరు డిసెంబర్ 04 ప్రజా జ్యోతి**

కూసుమంచి గ్రామానికి చెందిన దోతీ వెంకన్న మనవరాలు దోతీ సిరి గ్రామ శివారు ప్రాంతం నుండి సుమారు కిలోమీటర్ కు పైగా ఉన్న మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రతి రోజు ఉదయం ,సాయంత్రం సమయంలో ఇంటి నుండి భుజాన పెద్ద బ్యాగ్ మోసుకుంటూ నడుచుకుంటూ వెళ్తుంది.. విద్యార్థిని తండ్రి గత కొంత కాలం క్రితం చనిపోయాడు. పేద కుటుంబానికి చెందిన సిరి సైకిల్ కొనుక్కునే స్తోమత లేదు. ప్రతి రోజు నడిచి వెళ్తూ వస్తున్న విద్యార్థిని కుటుంబ పరిస్థితులు తెలుసుకున్న దివంగత పోలీస్ పటేల్ మహమ్మద్ ఖాజా మొహినొద్దీన్ కుమారుడు అబ్దుల్ మజీద్ ఆయన తండ్రి జ్ఞాపకార్థం విద్యార్థి సిరికి బుధవారం సైకిల్ నీ అబ్దుల్ మజీద్, స్థానిక మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, స్థానిక ప్రజలు ఆ విద్యార్థినికి





అందించారు.ఈసందర్భంగాపలువురుఆయనను ప్రశంసించారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ , మాజీ సర్పంచ్లు చెన్న మోహన్ , భారీ వీరభద్రం , అర్వపల్లి జనార్దన్ , అంతోటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నున్నావత్ బిక్షం నాయక్

పాలేరు డిసెంబర్ 04 ప్రజా జ్యోతి

ఆగస్ట్ – సెప్టెంబర్ నెలలో జరిగిన ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన నున్నావత్ బిక్షం నాయక్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించాడు. తన విజయానికి మద్దతు తెలిపి గెలుపుకు సహకరించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన విజయంలో కీలకపాత్ర పోషించిన జిల్లా నాయకులు, మండల నాయకులకు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శిలు, వివిధ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు, యూత్ అభిమానులు సహకారం మరువలేనిదని అన్నారు. రానున్న రోజుల్లో పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన



కార్యదర్శిగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కు , కార్యకర్తలకు, యూత్ అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా శ్రీశైలం యాదవ్

పాలేరు డిసెంబర్ 04 ప్రజా జ్యోతి

ఆగస్ట్ – సెప్టెంబర్ నెలలో జరిగిన ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా కూసుమంచి మండలం గైగోళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉడతల గూడెం గ్రామానికి చెందిన శ్రీశైలం యాదవ్ అత్యధిక మెజారిటీతో విజయం సాధించాడు. తన విజయానికి మద్దతు తెలిపి గెలుపుకు సహకరించిన తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి. పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన విజయంలో కీలకపాత్ర పోషించిన జిల్లా నాయకులు, మండల నాయకులకు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శిలు, వివిధ అనుబంధ సంఘ నాయకులు కార్యకర్తలు, యూత్ అభిమానులు సహకారం మరువలేనిదని అన్నారు. రానున్న రోజుల్లో పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో పాలేరు



నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కు , కార్యకర్తలకు, యూత్ అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న డిసిసిబి డైరెక్టర్



–అభివృద్ధిని చూసి కాంగ్రెస్ లోకి వలసలు...ఎంఎల్ఏ మట్టా.

సత్తుపల్లి డిసెంబర్ 4 ప్రజా జ్యోతి.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాకముందే,ఎంతో అభివృద్ధి చెందుతూ, ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలవుతుండటంతో అభివృద్ధిని చూసి,బిఆర్ఎస్ నుండి డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య బుధవారం సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో ఆమె కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అందరూ ఏకతాటిపై ఉండి, స్థానిక ఎన్నికలపై విజయం సాధిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయం మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదే చెన్నారావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా,మట్టా చెన్నారావు,రఫీ,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,మానుకోట ప్రసాద్,కొప్పుల నరేందర్ రెడ్డి,గంధ్ర విజయ సారధి రెడ్డి,యూనిస్, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీగా బెల్లంకొండ శరత్ ఎన్నిక

–3621ఓట్ల భారీ మెజారిటీ తో గెలుపు



పాలేరు డిసెంబర్ 0 4 ప్రజా జ్యోతి

ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీ గా కూసుమంచి కి చెందిన బెల్లంకొండ శరత్ ఎన్నికయ్యారు.బుధవారం ప్రకటించిన ఫలితాల్లో శరత్ 3621 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందాడు.ఈ సందర్భంగా జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు శరత్ ను ప్రత్యేకంగా అభినందించారు.శరత్ గత 15 సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారు. కాకతీయ యునివర్సిటీ పీ.హెచ్.డీ రీసెర్చ్ స్కాలర్ గా విద్యనభ్యసించుతూనే తెలంగాణ పోరాటం లో ముందుండి పోరాడాడు. రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పదవికి సహకారం చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతానని పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని శరత్ పేర్కొన్నారు. తనకు సహకరించిన క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి హఫీజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్టే. గురవయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసరావు, జిల్లా నాయకులు , కూసుమంచి మండల నాయకులు,కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి బెల్లంకొండ శరత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# థియేటర్ వద్ద తొక్కిసలాట.. బాలుడి పరిస్థితి విషమం



డిసెంబర్ 0 4 ప్రజా జ్యోతి

'పుష్ప–2' ప్రీమియర్ షోకు అభిమానులు భారీగా రావడంతో ఓ థియేటర్ వద్ద తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ క్రమంలో ఓ బాలుడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. పక్కనే ఉన్నవారు సీపీఆర్ చేసేందుకు ప్రయత్నించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన వీడియో వైరలవుతోంది. అయితే ఇది ఎక్కడ జరిగిందో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది